# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 195  బుధవారం 25- 03 - 2026  పేజిలు : 8  వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు

మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు

మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో

అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు

క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం

సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## కేంద్రంతో ఏపీ ప్రభుత్వం

# ఎంఓయూ..

### జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ



**అమరావతి, మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్ర ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖలో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనేది జల్ జీవన్ మిషన్ 2.0 లక్ష్యం. ఢిల్లీలో జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. 2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' సాకారం చేసేలా కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఓయూ చేసుకున్నాయి. జేజేఎంను 2028 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సేవలు, ప్రజల భాగస్వామ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. జల్ జీవన్ మిషన్ కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

2లో



**పారిశ్రామిక రంగంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ది చారిత్రాత్మక ఘట్టం:రామ్మోహన**

**అనకాపల్లి, మార్చి 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ – నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.




## ఒకవైపు శాంతి చర్చలు..

# మరోవైపు దాడులు..

ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగానే అంతర్జాతీయంగా కాస్త ఉపశమనం నెలకొంది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు లాభాలు ఆర్జించాయి. చమురు ధరలు తగ్గాయి. యుద్ధం విషయంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గినా ఇరాన్‌పై దాడులు మాత్రం ఆగడం లేదు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన తర్వాత కూడా ఇరాన్ నగరాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి ఇరాన్‌లోని పలు నగరాలపై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు కొనసాగాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మంగళవారం రాత్రి భారీ పేలుళ్లు సంభవించాయి. తబ్రిజ్, ఇస్ఫహాన్, కరాజ్ నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఇస్ఫహాన్‌లోని గ్యాస్ వ్యవస్థ, ఖొర్రమ్‌షహర్‌లోని పవర్ ప్లాంట్‌లను క్షిపణులు, డ్రోన్లు తాకాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ చేసి ఉంటుందని ఇరాన్ భావిస్తోంది. ఈ దాడులపై అమెరికా, ఇజ్రాయెల్ ఇప్పటివరకు స్పష్టతనివ్వలేదు మరోవైపు ఇజ్రాయెల్‌పై 78వ విడత దాడులను ప్రారంభించినట్టు ఐఆర్‌జీసీ తాజాగా ప్రకటించింది ఇజ్రాయెలోని టెల్ అవివ్, డివెూనా, ఇలాట్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్టు తెలిపింది. ఈ దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన పలు ప్రాంతాలు ధ్వంసమైనట్టు పేర్కొంది. మంగళవారం ఉదయం నుంచి పలు ఇజ్రాయెల్ నగరాల్లో సైరన్ల మోత మోగుతోంది.

## నేటి నుంచి కుప్పంలో పర్యటించనున్న భువనమ్మ




**చిత్తూరు, మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన కోసం సోమవారం రాత్రి కుప్పంలోని తమ నివాసానికి ఆమె చేరుకున్నారు. ఈ రోజు (మంగళవారం) ఉదయం కడపల్లి నివాసం వద్ద ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించనున్నారు. అనంతరం

2లో

## రాయపూడి ఘటన.. ప్రమాదమా, కుట్రకోణమా..


# విచారణ చేయండి: సీఎం



**అమరావతి, మార్చి 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో నిన్న(సోమవారం) రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఈరోజు(మంగళవారం) రివ్యూ నిర్వహించారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్నిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం

2లో



తెలుగు రాష్ట్రాలకు శుభవార్త..

## ఆర్డీటీ సేవలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**అమరావతి, మార్చి 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఆర్డీటీ సేవలు ఆగిపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఆర్డీటీకి అవసరమైన అనుమతులు

2లో

విజయవాడలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం..

# ఐసిస్ నెట్‌వర్క్ గుట్టురట్టు




**విజయవాడ, మార్చి 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్టుతో దేశవ్యాప్త ఉగ్రవాద నెట్‌వర్క్ గుట్టురట్టయింది. ఇది కేవలం స్థానిక అంశం మాత్రమే కాక, అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న భద్రతాపరమైన విషయమని పోలీసులు గుర్తించారు. విజయవాడ వంటి ప్రశాంతమైన నగరంలో ఇలాంటి నెట్‌వర్క్ బయటపడటం భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం 42 మంది సభ్యుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. విజయవాడలో పట్టుబడిన ముగ్గురు యువకులను విచారించగా, వారు సామాన్య నేరస్థులు కాదని, దేశవ్యాప్త, అంతర్జాతీయ ఉగ్రవాద సానుభూతిపరులతో సంబంధాలు కలిగి ఉన్నారని తేలింది. వీరి వెనుక ఉన్న బ[illegible]రీ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఏడు రాష్ట్రాల్లో

2లో

## రాయపూడి ఘటన.. ప్రమాదమా, కుట్రకోణమా.. విచారణ చేయండి: సీఎం

ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామగ్రి దగ్ధమైందని తెలిపారు. ఈరోజు సాయంత్రం సీఆర్డీఏ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఏం జరిగిందంటే..రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా లేక కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైపులకు నిప్పుపెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ

ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం: సీఆర్ పాటిల్ జల్ జీవన్ మిషన్ 2.0లో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం అనంతరం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీతో ఈ విషయంపై సంప్రదించారని తెలిపారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల మంది గృహాలకు కొళాయిలు ఇచ్చామని ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నామని వివరించారు. మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సి ఉందని తెలిపారు. 2024 కంటే ముందు మంజూరైన పథకానికి అనుగుణంగానే ఈ మిషన్ పొడిగించినట్లు వెల్లడించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు చర్యలు చేపట్టామని సీఆర్ పాటిల్ పేర్కొన్నారు.

## నేటి నుంచి కుప్పంలో పర్యటించనున్న భువనమ్మ

మంకలదొడ్డి, సింగారపురం, మొట్లచేను, కూసూరు గ్రామాలకు చెందిన మహిళలతో సమావేశమవుతారు. పైపాల్యంలో విలువల బడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో నారా భువనేశ్వరి భేటీ అవుతారు. 25వ తేదీ బుధవారం ఉదయం అర్జీల స్వీకరణ తర్వాత కుప్పం డిగ్రీ కళాశాలల్లో జరిగే జాబ్ మేళాలో భువనేశ్వరి పాల్గొంటారు. ఆ తర్వాత పెద్దకోటమానుపల్లిలో మహిళా సదస్సులో పాల్గొనున్నారు. 26వ తేదీ గురువారం శాంతిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. రామకుప్పంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి.. బల్ల గ్రామంలో మహిళలతో భువనేశ్వరి సమావేశం కానున్నారు. ఇక ప్రమాదంలో మరణించిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబాన్ని పరామర్శిస్తారు. 27వ తేదీ శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా కుప్పంలోని రామాలయాన్ని భువనేశ్వరి సందర్శిస్తారు. ఆ తర్వాత స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో జరిగే ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొంటారు. అనంతరం అమరావతిలోని తన నివాసానికి నారా భువనేశ్వరి తిరుగు ప్రయాణమవుతారు.

## శ్రీరామనవమి వేడుకల్లో భక్తులందరూ పాల్గొనండి

**ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నాగసరపు సుబ్బరాయ గుప్తా.**




క్రైమ్ కౌంటర్ -**నరసరావుపేట పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పట్టాభి రామస్వామి వారి** దేవస్థానంలో ఈనెల 27వ తేదీ జరగబోయే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శ్రీపట్టాభి రామస్వామి వారి దేవస్థానంలో మంగళవారం రాములవారిని పెళ్ళికొడుకుగా, సీతమ్మ వారిని పెళ్లికూతురుగా చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగసరపు సుబ్బరాయ గుప్త మాట్లాడుతూ గత 80సంవత్సరాల నుండి రాములవారి కళ్యాణం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని విష్వక్సేన పూజ,విశేష పూజలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాయ గుప్తా ధర్మపత్ని రాధా రాములవారికి, సీతాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన మహిళ భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. వేడుకల్లో రాముడిని పెళ్ళికొడుకుగా మంగళ స్నానాలు,నూతన వస్త్రాలు,అభరణాలతో మరియు సీతమ్మను పెళ్లికూతురుగా పట్టుచీర అభరణాలతో అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాలకు శుభవార్త.. ఆర్డీటీ సేవలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మంజూరయ్యాయి. దీంతో సంస్థకు ఎదురైన పరిపాలనా అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్డీటీ డైరెక్టర్ మంచో ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో అందుతున్న సేవలు వెలకట్టలేనివి.

2031 వరకు ఎఫ్‌సీఆర్ఏ అనుమతి..

అనంతపురం జిల్లాతో పాటు యావత్ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి పునరుద్ధరణ లభించడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది.

ఆర్‌డీటీకి ఊపిరిపోసిన కేంద్రం నిర్ణయం..

అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక చిత్రపటాన్ని మార్చేసిన ఆర్డీటీ సంస్థకు ఉన్న అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. విదేశీ నిధుల సేకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చి 22, 2031 వరకు పొడిగిస్తూ అధికారికంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది.

## విజయవాడలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం.. ఐసిస్ నెట్‌వర్క్ గుట్టురట్టు

పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. వీరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విచారణలో సంచలన అంశాలు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశంలోని 7 రాష్ట్రాలు(ఢిల్లీ, రాజస్థాన్, బీహార్, తెలంగాణ) వంటి ప్రాంతాలకు చెందిన సుమారు 42 మంది యువకులతో ఒక రహస్య సోషల్ మీడియా గ్రూప్ నడుస్తోంది. ఈ గ్రూప్ ద్వారా ఐసిస్ (xూxూ), కిలాఫత్ ఐడియాలజీని వ్యాప్తి చేస్తున్నారు. వీరంతా ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్నారు. భారతదేశాన్ని ఇస్లామిక్ స్టేట్‌గా మార్చాలనేది వీరి ప్రధాన సంభాషణల సారాంశమని పోలీసులు గుర్తించారు. జాతీయ జెండా స్థానంలో ఐసిస్ జెండాను పెట్టి ఫొటోలు దిగడం వీరి తీవ్రవాద ధోరణికి నిదర్శనమని పోలీసులు తెలిపారు.

అంతర్జాతీయ సంబంధాలు, శిక్షణ..

పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ఉన్న ఉగ్రవాద సంస్థలతో వీరు నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నారు. భారతీయ యువతను జిహాదీ వైపు మళ్లించి, శిక్షణ కోసం విదేశాలకు పంపేందుకు ఈ ముగ్గురు యువకులు ప్రోత్సహిస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లలో కీలకమైన ఆడియో క్లిప్పింగ్‌లు, జిహాదీ మెసేజ్‌లు లభించాయి.

పోలీసుల హెచ్చరిక..

ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక బృందాలను పంపాయి. దేశ భద్రతకు విఘాతం కలిగించే ఇలాంటి మిలిటెంట్ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. యువత సోషల్ మీడియాలో ఏయే గ్రూపుల్లో ఉంటున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, పిల్లలు ఉగ్రవాదం వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పోలీసులు కోరారు.

## అల్లూరి జిల్లా, చింతపల్లి మండలంలో గ్యాస్ కష్టాలు,






అల్లూరి జిల్లా, చింతపల్లి క్రైమ్ కౌంటర్ ప్రతినిధి మండలంలో గ్యాస్ కష్టాలు, బారులు తిరిన జనం, అరకొర గ్యాస్ లు తెచ్చి ఊరట, పట్టించుకోని జీసీసీ అధికారులు.

చింతపల్లి మండలంలో గ్యాస్ గోడౌన్ లో బారులు తీరి వున్నా జనం అరకొర గ్యాస్ లు తెచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టె వైనం కనిపిస్తుంది, గత వారం రోజుల నుండి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నారు, కానీ గ్యాస్ లు చాలిచాలని తెచ్చి కొంతమందికి ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు, అడిగితె స్టాక్ అయిపొయింది, రేపు రండి అని సమాధానం చెపుతున్నారు, దానితో అక్కడికి వచ్చి గ్యాస్ బుకింగ్ చేసుకున్నవారికి ఇచ్చి, ముందుగా గ్యాస్ బుక్ చేసుకున్నవారికి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, ఇది ఎక్కడి న్యాయం, ముందుగా బుక్ చేసుకుంటే వెళ్లిన వెంటనే ఇస్తారని ఆశతో చేసుకుంటే తప్ప, ఇది ఎక్కడి న్యాయం, తెలిసిన వారికీ ఒక న్యాయం, అమాయక గిరిజనులకు ఒక న్యాయం జరుగుతుంది. అమాయక గిరిజనులు బారులు తీరుతుంటే, తెలివైన వాళ్ళు అడ్డదారిలో వెళ్లి గ్యాస్ తీసుకుంటున్నారు.

## కలెక్టర్కు స్వాగతం పలికిన ఎమ్మార్వో ధనలక్ష్మి



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సుకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పెదకూరపాడు మండల తహసిల్దార్ ఎన్. ధనలక్ష్మి స్టేజి మీదకి బోకే అందించి సాదరంగా ఆహ్వానించారు .

## ఎమ్మెల్యే ప్రవీణ్ ను సత్కరించిన శ్రీనివాస్ రెడ్డి మాస్టర్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ను మంగళవారం ఘనంగా శాలువాతో సత్కరించారు పెదకూరపాడు మండల 75 తాళ్లూరు పీఎం శ్రీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు పాఠశాల పరిస్థితులు గురించి ఎమ్మెల్యే కి వివరించారు . పాఠశాలకి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకి శ్రీనివాస్ రెడ్డి మాస్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ తదితరులు ఉన్నారు.

## పిన్నెల్లి నీ మర్యాదపూర్వకంగా కలిసిన గజ్జల బృందం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల బృందం పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇటీవల నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి బేలుపై విడుదలైన సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి మాచర్ల లోని పిన్నెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ సందర్భంగా తమ అభిమాన నాయకులను పూలమాలవేసి దుశాలవాతో సత్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి ఎమ్మెల్యే ప్రవీణ్







**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరులో మంగళవారం నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా , సత్తనపల్లి ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, చిన్న తరహా పరిశ్రమల శాఖ రాష్ట్ర బోర్డు డైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు తో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలన్నారు.

సీఎం చంద్రన్న , మంత్రి లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు,భారీ ఉద్యోగ అవకాశాలు మెరుగు పడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెస్ఎంఈ రంగం ద్వారా తక్కువ పెట్టుబడితో వ్యాపార ప్రారంభానికి మంచి అవకాశాలు ఏర్పడుతున్నాయన్న ఎమ్మెల్యే.

రుణ పథకాలు, సబ్సిడీలు, శిక్షణ, స్టార్టప్ ప్రోత్సాహకాలు కల్పించి యువతకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.

యువత చదువులు అయిపోయిన తర్వాత ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా మరి కొంత మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్న ఎమ్మెల్యే.

కార్యక్రమంలో ఎమ్మెస్ఎంఈ సీఈఓ విశ్వ మనోహర్ , చైర్మన్ రవి శంకర్ , పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానీ , ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , బిజెపి జిల్లా అధ్యక్షులు శశి కుమార్ , పెదకూరపాడు నియోజకవర్గ ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్ , మల్లాది విష్ణు, నందిగాం ఆశీర్వాదం, మంచినేని రాజా, అక్కల రామిరెడ్డి, మొగల్ జాన్, సొసైటీ చైర్ పర్సన్స్ భాష్యం జగదీష్, ఎటుకూరి రత్నకుమార్, నాగోతు నాగార్జున, శివ నాగేశ్వరరావు, భావన సూర్యనారాయణ, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్

డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, మక్కెనసాగర్, పెనుముచ్చు రమేష్, ముంతాజ్, అంద్రా ప్రసాద్, గుడిపూడి రాజు, నాదెండ్ల కల్పన, గల్ల బాబురావు, వడ్లమూడి అప్పారావు, సీనియర్ నాయకులు ఏపూరి నాగేశ్వరరావు, పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా యువ నాయకులు సౌమిత్ చౌదరి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు సరిపూడి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించిన బాపట్ల జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్



**చీరాల, మార్చి 24, 2026 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల మండలంలో ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని వి.ఆర్.ఎస్ �& వై.ఆర్.ఎన్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, కెజిబివి, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహం, చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని బీసీ సంక్షేమ వసతి గృహం, కటారారి వారి పాలెం, జడ్పీ స్కూల్, ఓడరేవు జడ్పీ స్కూల్ తదితర ప్రాంతాలను వారు సందర్శించారు.

అలాగే వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎన్ కళాశాల మరియు మెడికల్ కళాశాల పరిసరాల్లో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, చీరాల మరియు వేటపాలెం మండలాల తహశీల్దార్లు గోపీకృష్ణ, గీతారాణి తదితరులు పాల్గొన్నారు

# చీపునుంతల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక....





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:–** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీనీ గ్రామ నాయకుల అందరి సమక్ష్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా మలే రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మిడతా శేఖర్, బీసీ. సెల్ అధ్యక్షులుగా బత్తుల మల్లేష్ గౌడ్, మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గోస్కె శ్రీశైలం గార్లు ఈ విధంగా 60 మందితో నూతన కమిటి నీ ఎన్నుకోవడం జరిగింది. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షలు ఈ కమిటీ కీ అధ్యక్షులుగా కొనసాగుతారు అని అధ్యక్షులు తెలిపారు.

నూతన అధ్యక్షులు మలే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి ప్రథంలో ముందుకు సాగుతుంది. అదేవిధంగా కల్వకుర్తి నియోజక వర్గం కూడా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యం, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే నారాయణ రెడ్డి నాయకత్వంలో.....అందరం ఐక్యమాత్యంతో కలిసి..... మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, నాయకులు వెంకట్రాజీ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడరేవు మరుగుదొడ్డి వద్ద అధిక వసూళ్లు-ప్రజల ఆగ్రహం




**చీరాల, మార్చి 24 (క్రైమ్ కౌంటర్):** చీరాల ఓడరేవు పంచాయతీ పరిధిలోని మరుగుదొడ్డి వద్ద అధిక రుసుములు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు, ప్రయాణికుల నుంచి నిర్ణయించిన దానికంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ వసూళ్లను వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ నిర్దేశిత రుసుములను మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి పరిస్థితిని పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన పల్నాడు కలెక్టరు కృతిక శుక్లా

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను మంగళవారం జిల్లా కలెక్టరు కృతిక శుక్లా తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను,ఈవియం యంత్రాలు బి.యులు, సియులు,వివిప్యాట్ లను,అక్కడి భద్రతా ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గొడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు.



ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

## కంభంపాడులో రైతన్న మీకోసం పాల్గొన్న రవిబాబు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెద్దకూరపాడు మండలం కంభంపాడు గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంను బోయపాటి రవిబాబు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్తెనపల్లి వారు మంగళవారం పర్యవేక్షించడం అయినది.నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు వేయటం,వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం వాడుకొనుట, రైతు సంక్షేమ పథకాలు శనగ, కంది కనీస మద్దతు ధరలు తదితర అంశాలు రైతులకు వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య గ్రామ వ్యవసాయ సహాయకులు రాహుల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఫుడ్ పాయిజన్.. 60 మందికి అస్వస్థత

**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నంద్యాల, నంద్యాలలోని వైఎస్ఆర్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఫుడ్ పాయిజన్ కలకలం రేగింది. వివాహంలో మిగిలిన ఆహారాన్ని బుడగ జంగాల కాలనీ వాసులకు పెళ్లి తరఫు వారు పంచిపెట్టారు. ఈ ఆహారాన్ని తిన్న కాలనీలోని 60 మంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో 10 మంది చిన్నారులు ఉన్నారు. బాధితుల్లో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు.

ఇది ఫుడ్ పాయిజనా? లేకుంటే.. తాగు నీటిలో ఏమైనా తేడా ఉందా? అనే కోణంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ ఘటనపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధిత కుటుంబ సభ్యులకు అధికారులు స్పష్టం చేశారు. బాధితులకు మరింత మెరుగైన వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా వారికి అధికారులు భరోసా ఇచ్చారు. ఘటనపై మంత్రి జనార్దన్ రెడ్డి ఆరా.. నంద్యాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరా తీశారు. ఈ ఘటనలో అస్వస్థతకు గురైన బాధితుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటూ స్థానిక వైద్యాధికారులను ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలంటూ జిల్లా ఉన్నతాధికారులను మంత్రి జనార్దన్ రెడ్డి ఆదేశించారు.

### మంగళగిరిలో టెక్స్టైల్ కంపెనీ దొంగతనం కేసు –

## 9 మంది అరెస్ట్, ప్రధాన నిందితుడు అమెరికాకు పరారీ...



**క్రైమ్ కౌంటర్ న్యూస్... గుంటూరు జిల్లా...** గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చిన్న కాకాని వద్ద ఉన్న ఓ టెక్స్టైల్ కంపెనీలో గత నెల జరిగిన భారీ దొంగతనం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసుల వివరాల ప్రకారం, ఈ దొంగతనంలో భాగంగా సుమారు రూ.45 లక్షల నగదు మరియు మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడు గోపాల్ అమెరికాకు పరారైనట్లు గుర్తించారు.. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ, పరారీలో ఉన్న గోపాల్‌ను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. మిగతా నిందితులపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు..

ఈ కేసు స్థానికంగా సంచలనం రేపగా, మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు తెలిపారు...

## పీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకం గురించి వివరిస్తున్న దృశ్యం??



**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** గుత్తి,డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పద్మనాభ పిలై సార్ గారు పెద్దవడుగూరు టౌన్ నందు పర్యటించడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్యంగా పెద్దవడుగూరు టౌన్ నందు పలు విధులలో పర్యటించి విద్యుత్తు కన్స్యూమర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పీఎం సూర్య ఘర్ బిజిలి యోజన పథకానికి సంబంధించి వివరించడం జరిగినది. సోలార్ కు సంబంధించిన ఉపయోగాలు మరియు సబ్సిడీ వివరాలు అదేవిధంగా రాబోవు రోజులలో దాదాపుగా 25 సంవత్సరాలకు పైగా ఎటువంటి విద్యుత్ చార్జీలు చెల్లించవలసిన అవసరం లేదని కన్స్యూమర్లకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు ఏఈ గారు షఫీవుద్దీన్ మరియు పెద్దవడుగూరు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మురుగు డ్రైనేజీ మరమ్మతులు చేయండి- షాపుల యజమానులు.



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట –** పట్టణం లోని స్థానిక పాత పల్నాడు బస్టాండ్ వద్ద సూరిబాబు మెడికల్ షాపు, శివ మెడికల్ షాపు, సాంబ కిరాణా షాపు, ముత్తూట్ ఫైనాన్స్ ల ఎదరు ఉన్న బజారు డ్రైనేజీ నిండి అందులో నుంచి మురుగు నీరు రోడ్డు మీదకు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. షాపుల వద్దకు వచ్చే కస్టమర్లకు ఇబ్బందులు కలుగుతూ దుర్గంధం వెదజల్లుతోందని షాప్ ల యజమానులు వాపోతున్నారు.గత వారం నుంచి మురుగునీరు బయటకు వస్తుండటంతో స్థానిక షాపులు వారు పురపాలక సిబ్బందికి సమాచారం అందించినా వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్రిక ముఖంగా పురపాలక అధికారులను వేడుకుంటున్నామని సత్వరం డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని షాపు యజమానులు కోరుతున్నారు.

# నాయి బ్రాహ్మణుల ఐక్య సమావేశం ఘనంగా నిర్వహణ





**చీరాల, మార్చి24, 2026 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో నాయి బ్రాహ్మణుల ఐక్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. పట్టణంలోని రోటరీ క్లబ్ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి నాయి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా చర్చించారు. వారి హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ అవకాశాలు, విద్యుత్ వినియోగంలో 200 యూనిట్ల వరకు ఉచిత సదుపాయం, వ్యక్తిగత దూషణలపై కఠిన చర్యలు వంటి అంశాలను నాయకులు వివరించారు. అలాగే నాయి బ్రాహ్మణులకు అసెంబ్లీలో ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నాయకుల ఆధ్వర్యంలో ఈ ఐక్య సమావేశం నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల––పేరాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కోరువాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట సుబ్బారావు, కార్యదర్శి వల్లూరి శ్రీనివాసరావు, కోశాధికారి మేడిశెట్టి సత్యనారాయణ, చైర్మన్ రుద్ర కోటి సదాశివం పాల్గొన్నారు. అలాగే ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమావేశంలో పలువురు నాయి బ్రాహ్మణులు ఐక్యంగా పాల్గొని సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పల్నాడు జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి

### అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి. – కలెక్టర్ కృతిక శుక్లా.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలని పలు శాఖా ధికారులను పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు –– అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి (ఎన్సిఓఆర్డీ)నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావుతో కలిసి కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీ–అడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు అక్రమంగా పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ మరియు ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని శాఖలు తమ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయంలో ఈగల్ టీమ్ మరియు పోలీస్ శాఖను కూడా కలుపుకొని నార్కోటిక్స్ అంశాలు మరియు ఎన్సిఓఆర్డి సమావేశం ప్రాముఖ్యతపై వివరించి కఠిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.అన్ని విద్యాసంస్థల్లో కేవలం ప్రసంగాలు మాత్రమే కాకుండా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహించాలని డిఈఓ మరియు విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు.నశా ముక్త్ భారత్ కార్యక్రమాలను చేపట్టాలని ప్రతి హాస్టల్ లలో డ్రగ్స్ మరియు గంజాయిపై అవగహన కల్పించాలని పోస్టర్ లను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల్లో నోడల్ అధికారిని నియమించాలని ప్రతి పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఏదైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం తెలిసి ఉన్నచో పోలీస్ శాఖకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్



1972 కు తెలియజేయవచ్చని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.డ్రగ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ అక్రమ విక్రయాలను పూర్తిగా నియంత్రించేందుకు ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా ఎన్‌ఆర్‌ఎక్స్ మెడిసిన్స్ ఆర్డర్ చేసి విక్రయిస్తున్న మెడికల్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి డ్రగ్స్ ముట్టుకోరు" అని ఐజిపి చెప్పిన విషయాన్ని తెలియజేశారు.అన్ని శాఖలు సమన్వయంతో జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. గ్రామాల్లో గంజాయి సాగుపై కింది స్థాయి అధికారులకు, ఫారెస్ట్ బీట్ అధికారులకు, ఈగల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972పై అవగాహన మరింత పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ పై అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం ఉంది.

### *డయాబెటిస్ ను నిర్లక్ష్యం చేయొద్దు –డాక్టర్ శ్రీకాంత్ రాజు.*




**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట – న్యూస్ ప్రతినిధి** (జీఎంకే గాంధీ )– డయాబెటిస్ వ్యాధితో బాధపడే వారికి కాళ్లలో రక్త ప్రసరణ తగ్గటం (పిఎడి)పై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్(హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ ఎండో వాస్కులర్ సర్జన్ క్లినికల్ డైరెక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు అన్నారు. పల్నాడు జిల్లా నర్సరావుపేట స్థానిక పెద్ద చెరువు లైన్ లోని మెడికల్ హాలులో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయాబెటిస్ రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్(పిఎడి) డిసీస్ సమస్య వేగంగా పెరుగుతుందని డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉండి చిన్న గాయాలు కూడా మానకుండ పెద్ద పెద్ద గాయాలుగా మారే ప్రమాదం ఉ ందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరికి నొప్పి తెలియకపోవచ్చు అని తెలిపారు. నడిచేటప్పుడు పాదాలలో నొప్పి,కాళ్లు చల్లబడటం,తిమ్మిర్లు, త్వరగా అలసిపోవడం, గాయాలు తొందరగా మానకపోవడం, వేళ్ళు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.తక్షణం బీపీ, షుగర్,డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని తెలిపారు.ధూమపానం అలవాటు ఉన్నవారు వెంటనే అలవాటు మానుకోవాలని అవసరమైన మందులు లేదా యాంజీయెప్లాస్టి వంటి చికిత్స లు తీసుకోవాలని అన్నారు.గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ముందస్తు జాగ్రత్తలతో కాలు పూర్తిగా కోల్పోయే ప్రమాదాన్ని నివారించవచ్చని డాక్టర్ శ్రీకాంత్ రాజు వివరించారు. కార్యక్రమంలో యశోద (హైటెక్ సిటీ) హాస్పిటల్స్ డిజియం సంతోష్ కుమార్, యశోద హాస్పిటల్స్ ఏపి మేనేజర్ చంద్రశేఖర్,యశోద హాస్పిటల్స్ గుంటూరు ఏరియా అసిస్టెంట్ మేనేజర్ ఖాసీంవలి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో దక్కని ఊరట

**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీ: వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీనిపై పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచనల మేరకు పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులోనే కొనసాగనుంది.



## జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన భారీ ర్యాలీ




**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లా కంభం మండలం. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యకార్యక్రమంలో భాగంగా ఈ రోజు కంభం టీబీ యూనిట్ ఆధ్వర్యంలో కంభం గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి కందులాపురం సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్య కార్యక్రమంలో డాక్టర్ రమేష్ మరియు డాక్టర్ కావ్య మరియు సూపరెండెంట్ డాక్టర్ శిరీష (చిన్న పిల్లల స్పెషలిస్ట్), టీబీ యూనిట్ సూపర్ వైజర్ కె. శ్రీనివాస్ రెడ్డి, యం ఎల్ హెచ్ పి లు, ఏయన్ఎం లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన సందర్భంగా ప్రజలకు టీబీ వ్యాధి గురించి వ్యాధి లక్షణాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రెండు వారాలపాటు జ్వరం, పొడి దగ్గు, దగ్గులో కఫం పడటం, బరువు తగ్గటం, రాత్రి పూట ఎక్కువగా చమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలోని టీబీ యూనిట్ కు వచ్చి రక్త పరీక్షలు, ఎక్స్ రే పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలి అని తెలియజేశారు. ఇంకా టీబీ అంటే నెమ్ము అని అర్థం. ఇది మనిషిలో రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉంటే అటాక్ చేస్తుందని కావున ఎవరూ భయపడనవసరం లేదని తెలిపారు. మంచి బలమైన ఆహారంతో టీబీ జబ్బును తరిమేయవచ్చని తెలిపారు.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ గా వీ. విజయ సునీత , రేపు (బుధవారం ) 12-45 గంటలకు మార్కాపురం కలెక్టరేట్ లో ఆమె ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ప్రోగ్రాం ను కవర్ చేయవలసిందిగా కోరుచున్నాము. (జిల్లా పౌర సంబంధాల అధికారి మార్కాపురం వారిచే జారీ చేయడమైనది ).

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఢిల్లీ:** అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు విద్య, వైద్యం వంటి సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థకు ఎదురైన ఇబ్బందులపై టీడీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన తెలిపారు. అయితే, ఆర్డీటీ వంటి సేవా సంస్థ ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరినట్లు ఆయన వెల్లడించారు. సీఎం ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఆర్డీటీ సంస్థ చేస్తున్న సేవలను వివరించినట్లు చెప్పారు. టీడీపీ ఎంపీలు కూడా గత ఏడాది నుంచి కలిసి కేంద్ర హోంశాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి, ఆర్డీటీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారం కావాలని కోరినట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ కృషి ఫలితంగా ఇప్పుడు ఆర్డీటీకి అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు లభించినట్లు తెలిపారు. ఇదే సమయంలో, ఈ అంశంపై వైసీపీ నేతలు పార్లమెంట్‌లో ఎప్పుడూ ప్రస్తావించలేదని ఆయన విమర్శించారు. సమస్యను ఎవరి దృష్టికి తీసుకెళ్లలేదని, ఇప్పుడు క్రెడిట్ కోసం మాట్లాడటం సరికాదని అన్నారు. ఆర్డీటీ సమస్య పరిష్కారంలో ఎవరు కృషి చేశారో ఆ సంస్థకు బాగా తెలుసని లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు.

## గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు,




**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ఉమ్మడి ప్రకాశం జిల్లా....** ఒంగోలు జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి స్పష్టం చేశారు.

మంగళవారం టంగుటూరు మండల కేంద్రంలోని నిర్మల ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ను జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలండర్ల వివరాలను, స్టాక్ రిజిస్టర్, డైలీ సేల్స్ రిజిస్టర్స్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గృహావసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, ఇండెంట్ ప్రకారం ఆయిల్ కంపెనీలు సరఫరా చేస్తున్నాయని తెలిపారు. సిలిండర్లను నిల్వ చేసినా, బ్లాక్ మార్కెటింగ్కు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలన్నారు, గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు...


## పార్కింగ్ ఎక్కడ సార్





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయ ఆవరణంలో ఉన్న పార్కింగ్ షెడ్డు లో బయట వ్యక్తులు వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో అధికారులు, సిబ్బంది తమ వాహనాలను పార్కింగ్ చేయాలంటే నానా అగచాట్లు పడుతున్నారు. విధిలేని పరిస్థితిలో వాహనాలను బయటనే పార్కింగ్ చేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలను పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలను తీసుకోవాలని కోరుతున్నారు.

## నేడు బిల్యానాథ్ కి గజ్జ పూజ



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి.** శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం ఒంగోలులో కూచిపూడి నేర్చుకుంటున్న బిల్య నాథ్ కు గజ్జ పూజ కార్యక్రమం బుధవారం జరగనుంది.గజ్జ పూజ జరిగిన వారికి నాట్య ప్రదర్శనకు అర్హత లభిస్తుందని నాట్యగురువు. కే లక్ష్మి తెలిపారు. కూచిపూడి నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన వారు 7780698718 నెంబర్ను సంప్రదించాలని కోరారు.మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విలువలు నేర్పే విధంగా కూచిపూడి నాట్యం నేర్చుకునే వారికి గజ్జ పూజ ఎంతో భక్తి భావంతో జరుగుతాయని అన్నారు ప్రతి ఒక్కరూ బిల్యనాథ్ ని ఆశీర్వదించాలని ఆమె పేర్కొన్నారు.

## డాక్టర్ రాకేష్ సేవలు భేష్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,** మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆరు పంచాయతీలు క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక చేశారు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా నెల్లూరు మెడికల్ కాలేజీ లో జాతిపిత మహాత్మా గాంధీ ప్రతిమను స్మరించుకున్నారు. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి .సుజాత , డిఎల్ఎటిఓ డాక్టర్ ఎస్ కే ఖాదర్ వలీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్ మంగళవారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలోఏఎన్ఎంలు యం .ఇందిర , జి సుమతి , యు అరుణ , జి .విజయలక్ష్మి పాల్గొన్నారు

## గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలం లోని పలుకూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం లో రైతుల గుర్తింపు సంఖ్యా నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసయధికారి అబ్దుల్ రహీం నిర్వహించి పలువురు రైతులను నమోదు చేసారు. రైతులు నమోదు చేసుకొని గుర్తింపు సంఖ్యను పొందవలెనని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం ద్వారాఅందే పథకాలకు రైతుల గుర్తింపు సంఖ్యా అనివార్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పి యం కిసాన్ నిధులు గుర్తింపు సంఖ్యా ఆధారంగా రైతులకు మంజూరు చేయబడతాయని తెలిపారు. రైతులు వారి స్థానిక రైతు సేవా కేంద్రం లో సంప్రదించి గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని కోరారు.

## విద్యుత్ కొనుగోలు ధర యూనిట్ రూ.4కు తగ్గాలి: సీఎం చంద్రబాబు



**ఇంటర్నెట్ డెస్క్:** విద్యుత్ శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో పలు కీలక సూచనలు చేశారు సీఎం. విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గించే అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.4కు తగ్గించటం సహా ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో 2028-29 నాటికి విద్యుత్ కొనుగోళ్ల వ్యయాన్ని తగ్గించేందుకు చేపట్టిన ప్రణాళికలను విద్యుత్ శాఖ అధికారుల ముందుంచారు ముఖ్యమంత్రి. విద్యుత్ రంగంలోని వివిధ విభాగాలలో సంస్కరణలు చేస్తే.. మొత్తంగా యూనిట్‌కు రూ.1.32 చొప్పున విద్యుత్ కొనుగోలు భారాన్ని తగ్గించవచ్చని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 2028-29 నాటికి యూనిట్ కొనుగోలు ధరను రూ.4.10కు తెచ్చేలా చర్యలు చేపట్టామని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ.. కొనుగోలు ధర రూ.4గా ఉండేలా తగ్గించాలన్నారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను ఉపయోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని అధికారులకు వివరించారు.విద్యుత్ సంస్థలను సమర్థవంతంగా నిర్వహించడంతో 2025-26 ఆర్థిక ఏడాదికి సుమారు రూ.339 కోట్ల వరకు ఆదా చేశామని సీఎం అన్నారు. ఈ తరహా పొదుపు చర్యలను మరిన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సంస్థలకు పెను భారంగా మారిన అప్పులను తగ్గించి.. ఛార్జీలు పెంచకుండా అప్పులు తీర్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## విద్యుత్తు వృద్ధా కు అడ్డుకట్టు ఎక్కడ!




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రభుత్వం పదేపదే విద్యుత్తును పొదుపు చేయాలని చెబుతున్న కొందరు అధికారులు నిర్లక్ష్య పుతీరులో ఉన్నారు అనే తీరు కనిపిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉంది. పోయేదే ప్రభుత్వ సొమ్మే కదా మా సొమ్ము కాదు కదా అనే ధోరణి లోఉన్నారు. పట్టణములోని ప్రాంతీయ వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత లైట్లు, ఫ్యాన్లు ఆపకుండా వెళుతున్నారు. విద్యుత్తు బిల్లు వృద్ధాతో పాటు, లైట్లు పాడైపోతున్నాయి. సమస్యను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా వైద్య ఉన్నత అధికారులు స్పందించి విధులు ముగిసిన తర్వాత ప్యానులు, లైట్లు ఆరిపేయాలని పలువురు కోరుతున్నారు.

## డాక్టర్ మాలకొండయ్య కుటుంబం కుఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణ ప్రాంత ప్రజలకు సుదీర్ఘకాలం వైద్య సేవలు అందించిన డాక్టర్ దన్యాసిమాలకొండయ్యవృద్ధాప్యం వలన మరణించిన విషయం పాఠకులకు విదితమే.ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు.

## కోర్టులంటే ప్రభుత్వాలకు చిన్నచూపు

**చట్టసభల్లో న్యాయవాదులకు స్థానం లేదు**

**సభల నిండా కాంట్రాక్టర్లు, ధనవంతులు, మాఫియా లీడర్లే**

**సుప్రీంకోర్టు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ**




**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ, 'చట్టసభల్లో న్యాయవాదులకు స్థానం లేదు. అసెంబ్లీ, పార్లమెంటులో కాంట్రాక్టర్లు, ధనవంతులు, మాఫియా లీడర్లే కనిపిస్తున్నారు. న్యాయస్థానాలంటే ప్రభుత్వాలకు చాలా చిన్న చూపు. వాటిని బలోపేతం చేద్దామన్న శ్రద్ధ లేదు. న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతను నిర్వర్తించడం లేదు" అని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో జరిగిన బెజవాడ బార్ అసోసియేషన్ 120వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'ఎవరైనా జడ్జి పదవీ విరమణ చేస్తే పరమపదించినట్టు లెక్కేస్తున్నారు. పదవీ విరమణ చేసిన న్యాయాధికారులకు విలువ ఉండడం లేదు. న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాలు కల్పించమని ప్రభుత్వాలను దేవురించాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపించిన న్యాయవాద వ్యవస్థ ఇప్పుడు దురదృష్టకర పరిస్థితుల్లో ఉంది. చట్టాలపై చట్టసభల్లో ఎలాంటి చర్చలు జరగడం లేదు. లోపభూయిష్టంగా చట్టాలను రూపొందించి ఆమోదిస్తున్నారు. ఈ కారణంగానే న్యాయస్థానాల్లో కేసులు పెరిగిపోయాయి' అని జస్టిస్ రమణ పేర్కొన్నారు. జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ... 'కృష్ణా జిల్లా కోర్టు 1930లో ఏర్పడింది. దాని పరిధి గంజాం నుంచి చిత్తూరు వరకు ఉండేది. ఆ కోర్టుకు నేను 99వ జడ్జిగా పనిచేశా. బెజబాడ బార్ దేశంలోని అన్ని బార్‌ల కంటే చాలా శక్తిమంతమైనది' అని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ రవి మాట్లాడుతూ... 'బెజవాడ బార్ అసోసియేషన్ ఎంతోమంది ప్రముఖులను సమాజానికి అందజేసింది. బార్ బలంగా ఉన్నప్పుడే న్యాయవ్యవస్థ బలంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య మాట్లాడుతూ, తన తండ్రి విజయవాడలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జడ్డి గోపి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాషా, బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్, చలసాని అజయ్‌కుమార్, గంగాభవానీ, చిదంబరం, శ్రీనివాసరాజు పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ రమణతోపాటు హైకోర్టు న్యాయమూర్తులను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

# ఎన్నికల హామీనీ నెరవేర్చకపోతే భూ పోరాటానికి సిద్ధం

## రావుల వెంకయ్య డిమాండ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారులను మమేకం చేసి భూ పోరాటానికి సిద్ధపడతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను కేటాయించి గృహ నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తానని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను ఇవ్వాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన ఒక సెంటు భూమి ఎలా సరిపోతుందని ప్రశ్నించిన కూటమి ప్రభుత్వం నాయకులు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు మేము అధికారంలోకి వస్తే నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయించి అందులో గృహ నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలను ఇస్తామని నమ్మబలికి గెలిచిన అనంతరం ఆ దిశగా పని చేయకుండా కాలయాపన చేయటం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను తూచా పాటించాలని లేనిపక్షంలో లబ్ధిదారులతో కార్యాచరణ రూపొందించుకొని సిపిఐ తరుపున భూ పోరాటానికైనా సిద్ధపడతామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్కటి కి రాష్ట్ర ప్రభుత్వం తెలుపకుండా ప్రజల సంక్షేమాన్ని సైతం దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భూసి సురేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పింఛన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి ఆనందమోహన్, కే మురళి, నత్తా రామారావు, నీలిశెట్టి నరసయ్య, బొజ్జ చంద్రమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, నాయకులు ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, లింగాబత్తిన మాధురి, స్కంద పూరి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జమ్మలమడుగు రవి, కంకణాల చిన బ్రహ్మయ్య, సింగయ్య, మిట్టనోసల సుభాన్, పొంతగాని మాధవ, తన్నీరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లాలో గ్యాస్ గోడౌన్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మార్కాపురం జిల్లా పోలీసులు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని త్రిపురాంతకం, వెలిగండ్ల, కనిగిరి, టీవీ పల్లి, రాచర్ల, సియస్ పురం తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ గౌడన్ పై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సంబంధిత రెవెన్యూ అధికారులు, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్యాస్ గోడౌన్ అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అగ్నిమాపక సదుపాయాలు, తగినంత నీటి వసతి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అదేవిధంగా, గ్యాస్ సిలిండర్ల నిల్వ, సరఫరా విధానాలు, రవాణా సమయంలో పాటించాల్సిన భద్రతా నిబంధనలు మరియు సంబంధిత రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్యాస్ గోడౌన్ యజమానులు మరియు నిర్వాహకులకు చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా కొనసాగించాలని, నిల్వలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగానిర్వహించాలని, ఎటువంటి అక్రమ రవాణా, అవకతవకలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.....

# 20 నెలల్లో రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు



**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ అభివృద్ధిలో కీలక మైలురాయి: ప్రధాని మోదీనక్కపల్లి, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటుతో ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ సత్తాను చాటి చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్రలో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడ పంచాయతీ శివారు పాటిమీద గ్రామంలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఏఎం (ఆర్సెలార్ మిట్టల్)/ఎన్ఎస్ (నిప్పన్ స్టీల్) ఇండియా గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్‌కు సోమవారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. 'చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా. పెట్టుబడులకు సరైన గమ్యస్థానం ఏపీ' అని సగర్వంగా ప్రకటించారు. ఆంధ్రుల హక్కు నినాదంతో గతంలో విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటుచేసుకున్నామని, ఇప్పుడు అడగకుండానే విశాఖ స్టీల్‌ప్లాంట్ కంటే పెద్ద పరిశ్రమ నక్కపల్లికి వస్తోందంటే ఈ ప్రాంత ప్రజల అదృష్టమనే చెప్పాలని వ్యాఖ్యానించారు. ఈ రెండు కర్మాగారాలూ దేశ ఉక్కు రంగంలో రాష్ట్రాన్ని మరింత ఉన్నత స్థానంలో నిలబెడతాయన్నారు.


ఈ ప్లాంటు ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను అందించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన తెచ్చిన మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రానికి ఈ పరిశ్రమ వచ్చిందన్నారు. 'ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తిచేశామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 20 నెలలు కావస్తోందని.. ఇప్పటికే రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే రానున్న మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చామని, ఇచ్చిన హామీ మేరకు పాలన సాగిస్తున్నామని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. 5,465 ఎకరాల్లో కొత్త ప్లాంటు 5,465 ఎకరాల్లో ఏర్పాటుచేస్తున్న కొత్త ఉక్కు పరిశ్రమతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దీనిని రెండు దశల్లో పూర్తిచేస్తాం. తొలి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు (ఎంఎంటీపీఐ), రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తాం. నక్కపల్లిలో ఏర్పాటుచేస్తున్నది స్టీల్‌ప్లాంట్ మాత్రమే కాదు. స్టీల్ సిటీకి పునాది. ప్లాంట్‌తో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టు కూడా రానుంది. రూ.11,192 కోట్ల పెట్టుబడితో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ఆరు వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. స్టీల్‌ప్లాంట్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తారు. 2028 డిసెంబరు నాటికి కోల్డ్ రోల్డ్ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. 2031 జూన్ నాటికి ఫస్ట్ బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి వస్తుంది. అదే ఏడాది డిసెంబరు నాటికి రెండో బ్లాస్ ఫర్నేస్ ఫేజ్-1 కూడా పూర్తవుతుంది. జాతీయ రహదారి నుంచి ఈ పరిశ్రమకు నాలుగు లైన్ల రహదారి నిర్మించడంతోపాటు నీళ్లు అందిస్తాం. విద్యుత్ సదుపాయమూ కల్పిస్తాం. స్టీల్‌ప్లాంట్‌కు కావలసిన ఐరన్ ఓర్‌ను పైప్‌లైన్ ద్వారా తీసుకొస్తారు. సంబంధిత శాఖకు ఈ మేరకు ఆదేశాలిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు.

ఈ వనరులు ఎక్కడా లేవు.. భూములు, లాజిస్టిక్స్, నిపుణులు, మానవ వనరులు ఏపీ సొంతం. ఈ స్థాయిలో వనరులు ఎక్కడా లేవు. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకు, డ్రోన్లు నుంచి ఏఐ టెక్నాలజీ వరకు అన్ని రంగాల్లోనూ రాష్ట్రానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ లీడర్స్‌కు నేనొక పిలుపిస్తున్నాను. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి రండి సంపద సృష్టించి వ్యాపారాలను విజయవంతం చేసుకోవడం ద్వారా రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వండి. యువత వినూత్న ఆలోచనలతో వ్యాపారాలు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం.

క్రైమ్ కౌంటర్
విజయవాడ

# ఇంటర్ పుస్తకాలు లీక్.. వాట్సాప్‌లో కొత్త సాఫ్ట్ కాపీలు ప్రత్యక్షం

**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల పాఠ్యాంశాలు లీక్ అయ్యాయి. సెకండియర్ పాఠ్యపుస్తకాల సాఫ్ట్‌కాపీలను కొందరు బయటకు లీక్ చేశారు. ముద్రణ కంపెనీల నుంచే సీడీలు లీక్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని సీరియస్‌గా తీసుకున్న తెలుగు అకాడమీ వివరణ ఇవ్వాలని వీజీఎస్ పబ్లిషర్స్‌కు నోటీసు జారీచేసింది. అయితే, తమ మెయిల్‌ను హ్యాక్ చేసి, పాఠ్యాంశాలను కాపీ చేశారని ఆ కంపెనీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇంటర్ విద్యాశాఖలో మొదటిసారిగా పాఠ్యపుస్తకాల కంటెంట్ ప్రైవేటు కాలేజీల చేతుల్లోకి వెళ్లిపోయింది. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తోంది.




రెండు కంపెనీలకు ముద్రణ బాధ్యత..

ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల ముద్రణ రెండు రకాలుగా జరుగుతోంది. ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే పుస్తకాలను ఉచితం విభాగంలో ముద్రిస్తారు. ప్రైవేటు కాలేజీలకు ఇచ్చే పుస్తకాలను సేల్ బుక్ విభాగం అంటారు. వచ్చే విద్యా సంవత్సరానికి సేల్ బుక్ ముద్రణను వీజీఎస్, విక్రమ్ కంపెనీలు టెండరు ద్వారా దక్కించుకున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ విద్యాశాఖ కీలక సంస్కరణలు చేసింది. గణితం ఎ, బిలను కలిపి ఒకటిగా చేసింది. బోటనీ, జువాలజీని బయాలజీ చేసింది. ఎన్‌సీఈఆర్‌టీ విధానాన్ని చాలావరకు అన్వయించుకుంది. ఈ సంస్కరణలు ఈ ఏడాది ఫస్టియర్ విద్యార్థులకు అమలయ్యాయి. వచ్చే ఏడాది సెకండియర్‌లోనూ ఈ మేరకు మార్పులు జరగాల్సి ఉంది. ఆ మేరకు నూతన విధానంలో తయారుచేసిన పాఠ్యపుస్తకాలను తెలుగు అకాడమీ ద్వారా ఇంటర్ విద్యాశాఖ ముద్రిస్తోంది. కొత్త పుస్తకాల సేల్ బుక్ ముద్రణ బాధ్యతను ఆ రెండు కంపెనీలకు వారం కిందట అప్పగించింది. ఆ కంపెనీలకు తెలుగు అకాడమీ సాఫ్ట్ కాపీలు పంపింది. వాటిని ముద్రించి, పుస్తకాలు తెలుగు అకాడమీకి అప్పగించడం మాత్రమే ఆ కంపెనీల బాధ్యత. అయితే రెండు రోజుల కిందట ఫిజిక్స్, గణితం, ఇతర కొన్ని సబ్జెక్టుల పుస్తకాల కాపీలు వాట్స్?ప్‌లోకి వచ్చేశాయి. అక్కడి నుంచి అనేక ప్రైవేటు కాలేజీలకు ఈ కాపీలు చేరాయి. దీంతో ఇంటర్ విద్యాశాఖలో పెద్ద దుమారం రేగింది. కీలకమైన పాఠ్యపుస్తకాలు ఎలా బయటకు వెళ్లాయనే దానిపై విచారణ చేపట్టిన తెలుగు అకాడమీ ముద్రణ కంపెనీ ల ద్వారానే లీకేజీ జరిగిందనే ప్రాథమిక అంచనాకు వచ్చింది. దీనిపై వివరణ ఇవ్వాలని వీజీఎస్ కంపెనీకి నోటీసులు జారీచేసింది. బయటకు ఇవ్వడం తీవ్ర నేరమే! ప్రభుత్వం ముద్రించే పాఠ్యపుస్తకాల కాపీలను ఇతరులు ముద్రిస్తే తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఆ పుస్తకాల కంటెంట్‌పై పూర్తి కాపీరైట్‌లు ప్రభుత్వానికే ఉంటాయి. అయితే, ప్రైవేటు కాలేజీలు ఈ కంటెంట్‌ను కాపీ చేసి పేర్లు మార్చి... తమ సొంత పుస్తకల్లాగా చిత్రీకరించి రెండు మూడు రెట్లు అదనపు ధరలకు అమ్ముతున్నాయి. ఇప్పుడు... కొత్తగా మారిన పుస్తకాలను ఆదిలోనే బయటకు లీక్ చేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

# డ్రగ్స్-కాల్పుల' కేసులో దూకుడు!



**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కాల్పులు, డ్రగ్స్ కేసుకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న ప్రధాన నిందితులు రోహిత్‌రెడ్డి, రితీష్ రెడ్డి, నమిత్ శర్మలను 3 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ఈ మేరకు సోమవారం ఆదేశా లు జారీ చేసింది. దీనితో వారిని ప్రశ్నించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) సిద్ధమైంది. దర్యాప్తులో మిగతా నిందితులు వెల్లడించిన వివరాల ఆధారంగా ముగ్గురు ప్రధాన నిందితులను ప్రశ్నించనుంది. మొయినాబాద్‌లో రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు పాల్గొన్న పార్టీలో డ్రగ్స్ లభించడం, తనిఖీలకు వెళ్లిన పోలీసులపై నిందితులు జరిపిన కాల్పులు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో రోహిత్‌రెడ్డి, నమిత్ శర్మ, రితీష్ రెడ్డి అరెస్టయి, జైలులో రిమాండ్‌లో ఉండగా.. ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్, మరో ఏడుగురు నిందితులు స్టేషన్ బెయిల్‌పై బయట ఉన్నారు. లోక్‌సభ సమావేశాల అనంతరం విచారణకు వస్తానని పుట్టా మహేశ్ చెప్పడంతో.. మిగతా ఏడుగురు నిందితులను సిట్ బృందం రోజువారీగా విచారిస్తోంది. నిందితుల్లో కొందరికి దుబాయ్‌లో పెట్టుబడులు ఉండటం, డ్రగ్స్, నేర మాఫియాలతో సంబంధాలు ఉన్నట్టు తెలియడంతో వారి ఆర్థిక లావాదేవీలను సిట్ ఆరా తీస్తోంది. ఇప్పుడు ప్రధాన నిందితులను కస్టడీలోకి తీసుకుంటుండటంతో కేసు మూలాలన్నీ బయటికి వస్తాయని భావిస్తోంది. ఇప్పటివరకు గుర్తించిన ఆధారాలు, సమాచారాన్ని వారి ముందుపెట్టి ప్రశ్నించేందుకు సిట్ సిద్ధమైంది. మంగళవారం ఉదయం కస్టడీలోకి తీసుకోగానే వారిని మొయినాబాద్ ఫామ్‌హచి?సకు తీసుకువెళ్లి, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకా శం ఉందని తెలిసింది. కాగా.. ఈ సందర్భంగా అభిషేక్ సింగ్ ఇప్పటివరకు 24సార్లు రోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేసినట్టు తేలింది. దీనితో ఆ 24 పార్టీలపై పోలీసులు ఫోకస్ పెట్టారు.

# దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు రండి

**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బిహార్ కేడర్ ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణార్హతపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో ఈ వ్యవహారంపై తగిన ఉత్తర్వులు జారీచేస్తామని పేర్కొంటూ విచారణను ఏప్రిల్ 6కి వాయిదా వేసింది. అప్పటివరకు దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు హాజరుకావాలని నాయక్‌ను ఆదేశించింది. 24 గంటలు పనిచేసే సెల్‌ఫోన్, వాట్స్‌ప నెంబర్లను దర్యాప్తు అధికారికి అందజేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తును కొనసాగించవచ్చని, ఈ క్రమంలో పిటిషనర్‌పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని దర్యాప్తు అధికారికి సూచించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఉత్తర్వులు ఇచ్చారు. దర్యాప్తు అధికారి ముందు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చి, ఆన్‌లైన్‌లో విచారణకు హాజరయ్యేందుకు వెసులుబాటు ఇవ్వాలన్న సునీల్ నాయక్ అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి ఆ తరహా వెసులుబాటు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. రేపటి రోజున జైలు శిక్షను కూడా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో అనుభవిస్తాననే ప్రమాదం ఉందన్నారు.




ఇదీ కేసు తనను సీఐడీ అధికారులు కస్టోడియల్ టార్చర్‌కు గురిచేశారని పేర్కొంటూ మాజీ ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2024, జూలై 11న గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందుస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అప్పటి సీఐడీ డీఐజీ సునీల్ నాయక్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు రాగా పిటిషన్ విచారణార్హతపై ఇరుపక్షాలు వాదనలు వినిపించాయి. సునీల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, న్యాయవాది ఎన్. అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. పిటిషనర్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌కు విచారణార్హత ఉందని, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సునీల్ నాయక్ ఈ నెల 23న దర్యాప్తు అధికారి ముందు హాజరయ్యారని తెలిపారు. దర్యాప్తు అధికారి ముందు ఆన్‌లైన్‌లో విచారణకు హాజరయ్యేందుకు వెసులుబాటు ఇవ్వాల ని అభ్యర్థించారు. అయితే, ఈ వినతిని న్యాయమూర్తి తోసిపుచ్చారు. పోలీసుల తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ అగర్వాల్, పోసాని వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. "అరెస్టు మెమోపై సునీల్ నాయక్ సంతకం చేశారు. అరెస్టుకు కారణాలు ఆయనకు తెలియజేశాం. పిటిషనర్‌పై నమోదు చేసిన సెక్షన్లలో ఏడేళ్ల పైబడి శిక్షకు వీలున్నవి ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారెంట్ లేకుండా అరెస్టు చేయవచ్చు. దర్యాప్తు అధికారి ముందు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వొద్దు." అని కోరారు.

# నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఎంవోయూ




**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు నిమిత్తం ఏఎం/ఎన్ఎస్ (ఇండియా) సంస్థ రాష్ట్రప్రభుత్వంతో రెండు ఒప్పందాలు చేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంటుకు శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలో సీఎం చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఆ సంస్థ ఈ ఎంవోయూలు చేసుకుంది. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేలా ఒకటి, ఆధునిక ఉత్పత్తి సామర్థ్యాలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేలా మరో ఎంవోయూ చేసుకుంది. అత్యాధునిక మెటలార్జికల్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా యువతకు మెరుగైన నైపుణ్యం, తయారీ సామర్థ్యాలను కల్పించడం ఈ ఏంవోయూల ముఖ్య ఉద్దేశం.

# అమరావతిపై ఎవరు కుట్రలు చేసినా ఉపేక్షించేది లేదు: మంత్రి అనిత



**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు.

సోమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

# జగన్‌కు మాట్లాడే దమ్ము లేదు



**మార్చి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'వైఎస్ సజీవ అర్ధభాగం.. విజయమ్మ రాసిన లేఖపై మాట్లాడే దమ్ములేని జగన్.. తన పార్టీ నేతలనాలో లేదా కుక్కలనాలో.. వారి తో మొరిగిస్తున్నాడు' అని ఏపీసీసీ అధ్యక్షురా లు షర్మిల మండిపడ్డారు. విజయవాడలో సోమవారం ఆమె మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం విశాఖలో తాను మాట్లాడుతూ.. సునీతపై అవినాశ్‌రెడ్డి చేసిన అసత్య ఆరోపణల ను ఖండించానని, అదే పెద్ద నేరమైందని అ న్నారు. తాను వివేకా హత్య గురించి మా ట్లాడుతుంటే వాళ్లు ఆస్తుల గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. "వివేకా హత్యకు గురైన రోజు ఉదయం 7 గంటల నుంచి జగన్ మీడియాలో 'గుండెపోటుతో చనిపోయారు' అంటూ పదేపదే వార్త ప్రసారమైంది. ఆ సమయంలో అక్కడ ఉంది అవినాశ్‌రెడ్డి, జగన్ మీడియా ప్రతినిధులు. అప్పటికి సునీత హైదరాబాద్ నుంచి బయలుదేరనేలేదు. వాస్తవమిది కాగా, దీనికి భిన్నంగా అవినాశ్‌రెడ్డి.. 'గుండెపోటు కథ సునీత అల్లిం ది' అంటూ అబద్ధాన్ని ప్రచారం చేయడానికి పూనుకున్నారు. నిజం తెలిసిన వ్యక్తిగా నేను దానిపై మాట్లాడాను. ఒక వేళ దీనిపై మాట్లాడాల్సి వస్తే అవినాశ్‌రెడ్డి లేకపోతే జగన్ మీడియాను నడుపుతున్న భారతి మాట్లాడాలి. వారికి దీనిపై మాట్లాడే ద మ్ములేక వైసీపీ నేతలతో ఆస్తుల గురిం చి మాట్లాడిస్తున్నారు. ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పడం ద్వారా దానిని నిజం చేయవచ్చనుకుంటున్నారు. కాని సత్యా న్ని ఎప్పటికీ దాచలేరు. ఆస్తుల గురించి పదేపదే మాట్లాడుతున్నానని, జగన్ జైలుకు వెళ్లడానికి నేను కుట్ర చేశానని, చంద్రబాబుతో నేను, సునీత చేతులు కలిపామని డిల్యూజనల్‌గా.. ఏదేదో ఊహించుకొని.. మాట్లాడుతున్నారు. చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారాల్సిన అవసరం నాకు లేదు. వేరేవాళ్ల ఆస్తులను అనుభవిస్తున్నది జగన్, నేను కా దు. ఆస్తులే నా అజెండా అయితే నేను, జగ న్ సంతకాలు చేసిన ఎంఓయూని ఎప్పుడో బయటపెట్టేదాన్ని.నా చేతిలోనే ఉన్న ఎంఓయూని నేను బయటపెట్టలేదు. ఆస్తి కోసం కోర్టుకూ ఎక్కలేదు. ఆస్తులు నా లక్ష్యం కాదు. సరస్వతి షేర్ల కోసం అమ్మపై కోర్టుకు వెళ్లిన జగన్.. ఆ ఎంవోయూని కోర్టులో సబ్మిట్ చేశా రు. ఆయన మూలంగానే అది ఇప్పుడు పబ్లి క్ డొమైన్‌లో ఉంది. ఆస్తులే ముఖ్యమనుకుంటే ఆంధ్రలో కా కుండా తెలంగాణలో పార్టీని స్థాపించేదాన్నేకాదు. వైఎస్ ఆశయాల కోసమే రాజకీయాల్లో ఉన్నాను. తన యావదాస్తి నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలన్న వైఎస్ ఆకాంక్షను విజయలక్ష్మి సంతకం చేసి లేఖ విడుదల చేశారు. ఆస్తుల పంపకంలో జగన్, తన మేనల్లుడు, మేనకోడలికి అన్యాయం చే శాడన్నారు. ఇక గ్లోబల్స్ ప్రచారం ఆపాలన్నా రు. కాని వైసీపీ వాళ్లు ఇంకా మాట్లాడుతున్నారంటే.. మొరగడం కుక్కల నైజం అనుకోవాలి. లేఖ నిజం కాదని, ఆమెతో బలవంతం చేసి సంతకం చేయించానని సైతాన్ సైన్యం ప్రచారం చేస్తోందని విన్నాం. నిజంగానే సం తకం పెట్టకపోతే ఆమె బయటకు వచ్చి దా నిని చెప్పలేరా? లేకపోతే జగన్ ఫోన్ చేసి అడగలేరా? మీడియా ప్రతినిధిని పంపించి ఇంటర్వ్యూ తీసుకోవచ్చు కదా? నిజమేమిటో తెలుసు కాబట్టే జగన్ మాట్లాడడం లేదు. మాట్లాడే దమ్ములేదు.' అన్నారు.

క్రైం కౌంటర్
సినిమా
బుధవారం 25 మార్చి 2026



# దివ్యభారతి చనిపోయే ముందు అసలేం జరిగిందంటే

సినిమా ఇండస్ట్రీలో ఆమె ఓ ధ్రువ తార.. చిన్నవయసులో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇండస్ట్రీని షేక్ చేసింది నటి దివ్యభారతి. స్టార్ హీరోయిన్ గా సినిమాలు చేస్తూ దూసుకుపోయింది దివ్యభారతి. తిరుగులేని హీరోయిన్ గా మారుతుంది అనుకునే సమయంలో ఆమె మరణం అందరికి ఊహించని షాక్ ఇచ్చింది.  1993 ఏప్రిల్ 5న బాలీవుడ్ నటి దివ్యభారతి మరణ వార్త దేశాన్ని కలచివేసింది. ముఖ్యంగా సినీ పరిశ్రమను ఉలిక్కిపడేలా చేసింది. దివ్యభారతి 1974 ఫిబ్రవరి 25న ముంబైలోని ఒక మధ్యతరగతి మరాఠీ కుటుంబంలో జన్మించింది. చిన్నతనం నుంచీ చురుకుగా ఉండే ఆమె చదువులో వెనుకబడి ఉండేది. టీనేజ్‌కు రాగానే చదువు మానేసి మోడలింగ్ వైపు దృష్టి సారించింది. 15 ఏళ్ల వయసులోనే ఆమె అందానికి ముగ్ధులై అనేక మోడలింగ్ అవకాశాలు వచ్చాయి. కుటుంబం వ్యతిరేకించినా, ఆమె మోడలింగ్‌ను కొనసాగించింది. మొదట బాలీవుడ్ నటుడు గోవిందా తమ్ముడు కీర్తి కుమార్ దృష్టిలో పడి, రాధా కా సంగమ్ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం పొందింది. అయితే వయసు తక్కువగా ఉండటం వల్ల ఆ చిత్రం నుంచి తొలగించారు. దీంతో దివ్యభారతి డిప్రెషన్‌కు లోనైంది. ఆమె బాధను చూడలేక, తల్లిదండ్రులు సినిమాల్లో నటించడానికి పూర్తి స్వేచ్ఛనిచ్చారట. 16 ఏళ్ల వయసులో తెలుగులో వెంకటేష్ సరసన బొబ్బిలి రాజా సినిమాతో అరంగేట్రం చేసింది. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్టవడంతో, దివ్యభారతి ఓవర్ నైట్ లో స్టార్‌గా మారిపోయింది. ఆమె అందం, అభినయానికి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ తర్వాత వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. మోహన్‌బాబుతో అసెంబ్లీ రౌడీ, చిరంజీవితో రౌడీ అల్లుడు వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించి స్టార్ గా మారిపోయింది. ఆతర్వాత బాలీవుడ్‌కు చేరుకుంది. 1990లో రెండే సినిమాలు చేసిన దివ్యభారతి, 1991లో నాలుగు, 1992లో బాలీవుడ్, టాలీవుడ్‌లలో కలిపి 11 సినిమాల్లో నటించింది.  14 నెలల్లో బాలీవుడ్‌లో 14 సినిమాలకు సైన్ చేసి, అతి తక్కువ సమయంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా మారింది. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు దివ్యభారతి తీసుకున్న ఒక నిర్ణయం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. 17 ఏళ్ల వయసులో తనకంటే 12 ఏళ్లు పెద్దవాడైన బాలీవుడ్ నిర్మాత సాజిద్ నదియాద్వాలాను ప్రేమించింది. కుటుంబ సభ్యుల అంగీకారం లేకుండా 1992లో తన 18వ పుట్టినరోజు తర్వాత రెండు నెలలకే సాజిద్‌ను వివాహం చేసుకుంది. పెళ్లి కోసం తన పేరును సనా నదియాద్వాలాగా మార్చుకుంది. ఈ వివాహాన్ని చాలాకాలం రహస్యంగా ఉంచింది. అయితే, సాజిద్‌కు దావూద్ గ్యాంగ్‌తో ఉన్న సంబంధాలు దివ్యభారతి జీవితంలో పెద్ద సమస్యగా మారాయి. ఈ విషయాలు దివ్యభారతికి తెలిసిన తర్వాత వారి మధ్య తీవ్ర మనస్పర్ధలు, గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ ఒత్తిడితో దివ్యభారతి డిప్రెషన్‌కు లోనై, మద్యానికి, మాదకద్రవ్యాలకు బానిసయ్యింది. 1993 ఏప్రిల్ 5న దివ్యభారతి తన ముంబైలోని అంధేరి వెస్ట్‌లోని తులసి అపార్ట్‌మెంట్ ఐదవ అంతస్తులోని ఫ్లాట్‌లో ఉంది. ఆ సాయంత్రం ఆమె స్నేహితురాలు, కాస్ట్యూమ్ డిజైనర్ నీతా లుల్లా, ఆమె భర్త శ్యామ్ లుల్లా అక్కడకు వచ్చారు. పనిమనిషి అమృత కిచెన్‌లో ఉండగా, వీరు ముగ్గురూ మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న దివ్యభారతి తన ఫ్లాట్ బాల్కనీ విండోలో కూర్చుంది. అది ఆమెకు అలవాటు. అకస్మాత్తుగా ఆమె గట్టిగా అరిచి, బాల్కనీ నుంచి కిందకు పడిపోయింది. తీవ్ర గాయాలైన ఆమెను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించింది. ఐదేళ్ల విచారణ తర్వాత, పోలీసులు దివ్యభారతి మరణాన్ని ప్రమాదవశాత్తు జరిగినట్లు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి కేసును ముగించారు. అయినప్పటికీ, ఆమె మరణం వెనుక హత్యా లేక ఆత్మహత్యా అనే అనుమానాలు ఇప్పటికీ ఉన్నాయి.





# కొర్రలతో ఇలా చేస్తే డయాబెటిస్ సహా ఆ సమస్యలన్నీ ఖతమే..

ప్రస్తుత కాలంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది.. షుగర్, అధిక బరువు సహా.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్న ఇలాంటి పరిస్థితుల్లో శరీరానికి మేలు చేసే చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. అలాంటి చిరుధాన్యాలలో కొర్రలు  ఒకటి.. ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు పుష్కలంగా ఉండే కొర్రలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. ఇవి మధుమేహం నియంత్రణకు, బరువు తగ్గడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.. అంతేకాకుండా నరాలకు బలాన్ని ఇచ్చి, రక్తహీనతను తగ్గిస్తాయి. డైటీషియన్ల ప్రకారం.. కొర్రలు, ఆంగ్లంలో ఫాక్స్‌టైల్ మిల్లెట్ లేదా ఇటాలియన్ మిల్లెట్ అని పిలిచే.. ఈ అద్భుతమైన సిరిధాన్యం.. దాని విశేషమైన పోషక విలువలతో ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. లేత పసుపు రంగులో ఉండే ఈ మిల్లెట్‌ను గుర్తించడం సులభం. దీనిలో దాదాపు 8% ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరుకు తోడ్పడటమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఐదు సిరిధాన్యాలలో కొర్రలు అత్యంత సమతుల్యమైన పోషకాలను అందిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

కొర్రలు ముఖ్యంగా రెండు ప్రధాన రకాల ఆరోగ్య సమస్యలకు మంచి పరిష్కారంగా సూచిస్తారు.. నరాల సంబంధిత, కీళ్ల సంబంధిత రోగాలు.

నరాల సంబంధిత సమస్యలు:

నరాల వ్యవస్థ పనితీరు మెరుగుపరచడంలో కొర్రలు సహాయపడతాయి. ఫిట్స్ (ఎపిలెప్సీ), సయాటికా, వణుకు (ట్రమర్స్), నడకలో సమస్యలు వంటి వాటికి కొర్రలు ఆహారంలో భాగం చేయడం మంచిదని సూచించబడింది. పార్కిన్సన్స్, ఆల్జైమర్స్ వంటి దీర్ఘకాలిక నరాల క్షీణత సంబంధిత వ్యాధులకు కూడా కొర్రలు ప్రయోజనకరంగా ఉంటాయి. సయాటికా గురించి మరింత వివరించాలంటే, వెన్నెముకలోని రెండు వెర్టిబ్రల్ ఎముకల మధ్య డిస్క్ స్పేస్ సన్నగా మారినప్పుడు నరాలు ఒత్తిడికి గురై నొప్పి కలుగుతుంది. దీనినే సయాటికా అంటారు. చిన్నపిల్లలలో తరచుగా కనిపించే బెడ్ వెట్టింగ్ సమస్యకు, అలాగే జ్వరం తీవ్రంగా ఉన్నప్పుడు వచ్చే ఫిట్స్‌కు కూడా కొర్రలను అధిక ప్రమాణంలో వాడాలని సూచిస్తారు.

కీళ్ల సంబంధిత సమస్యలు:

కీళ్ల ఆరోగ్యానికి కూడా కొర్రలు ఎంతో మేలు చేస్తాయి. ఆస్టియోఆర్థరైటిస్, ఇతర అన్ని రకాల ఆర్థరైటిస్ సమస్యలు, కీళ్ల నొప్పి, వాపు వంటి వాటికి కొర్రలు సమర్థవంతమైన ఆహారంగా పరిగణిస్తారు. కొర్రలలో ఉండే యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడవచ్చు.



అయితే, కేవలం కొర్రలను మాత్రమే కాకుండా, అన్ని సిరిధాన్యాలను సమతుల్య పద్ధతిలో ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం. ఒకే రకమైన మిల్లెట్‌ను మాత్రమే వాడటం అంత మంచిది కాదని, వారంలో వివిధ రకాల సిరిధాన్యాలను ప్లాన్ చేసుకోవడం వల్ల అన్ని పోషకాలు లభిస్తాయని నిపుణులు సూచిస్తారు. తద్వారా, మీ ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా సరైన ఆహార ప్రణాళికను మీరే రూపొందించుకోవచ్చు. కొర్రలు ఒక అద్భుతమైన ఆహారంగా పరిగణించబడి, నరాలు, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని డైటీషియన్లు చెబుతున్నారు.

ఇలా తీసుకోండి..

కొర్రలను తీసుకోవడానికి.. ముందుగా 4-6 గంటల పాటు నానబెట్టి, ఆపై అన్నం, కిచిడీ, ఉప్మా లేదా పులిహోరలా వండుకోవచ్చు. బియ్యంలానే 1:3 నిష్పత్తిలో నీరు పోసి పొయ్యి మీద లేదా ప్రెషర్ కుక్కర్‌లో 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించి, కూరలు లేదా పప్పుతో కలిపి తీసుకోవడం వల్ల ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా అందుతాయని పేర్కొంటున్నారు. ముందుగా.. తాలింపు వేసి.. మసాలా, కారం ఉప్పు.. జోడించి.. కుక్కర్ లో ఉడికించాలి.. ఆ తర్వాత.. కొత్తిమీర వేసి సర్వ్ చేసుకోవాలి.. కొర్రలను ఉదయాన్నే తీసుకుంటే మంచిది. ఇంకా కొర్రల జావ, కొర్రల ఇడ్లీ కూడా తయారు చేసుకొని తినవచ్చు..

# పెద్దగా పట్టించుకోరు.. కానీ, ఏమన్నా పోషకాలా..?



ఆరోగ్యకరమైన జీవనశైలికి నిత్యం పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం అవసరం. సీజనల్‌గా లభించే పండ్లతో పాటు అన్ని కాలాల్లోనూ దొరికే నారింజ పండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. నారింజ పండులో ఉండే ఔషధ గుణాలు, పోషక విలువలను గురించి తెలుసుకుంటే.. ఈ పండును అస్సలు వదలకుండా తింటారు. వాస్తవానికి నారింజ పండు అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, బి స్వల్పంగా, విటమిన్ సి, బి1 అధిక మోతాదులో లభిస్తాయి. మానవ శరీరానికి రోజుకు అవసరమయ్యే విటమిన్ సి లో దాదాపు 70% వరకు ఒక నారింజ పండు నుంచే పొందవచ్చు. వీటితో పాటు సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, రాగి, గంధకం, క్లోరిన్లు వంటి ముఖ్యమైన ఖనిజాలు కూడా ఇందులో సమృద్ధిగా ఉంటాయి.

నారింజలో సమృద్ధిగా లభించే విటమిన్ సి శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఇది శరీరానికి ఐరన్‌ను గ్రహించడంలో సహాయపడి, రక్తనాళాలు, కార్టిలేజ్, కండరాలు, బోన్ కొల్లాజెన్ ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. నారింజలోని ఫైబర్ త్వరగా ఆకలి కాకుండా పొట్ట నిండిన భావనను కలిగిస్తుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నారింజలో సాల్యుబుల్ (కరిగే), ఇన్సాల్యుబుల్ (కరగని) అనే రెండు రకాల ఫైబర్‌లు ఉంటాయి. పండు పై పొరలో ఇన్సాల్యుబుల్ ఫైబర్ ఉండగా, గుజ్జులో సాల్యుబుల్ ఫైబర్ లభిస్తుంది. ఈ ఫైబర్‌లు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

నారింజ పండు దాని నారింజ రంగు కారణంగా యాంటీఆక్సిడెంట్లు, కెరోటినాయిడ్లను సమృద్ధిగా కలిగి ఉంటుంది. ప్రతి నారింజలో 170 కంటే ఎక్కువ ఫైటోకెమికల్స్, 60 ఫ్లేవనాయిడ్లు ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి రోగనిరోధక లక్షణాలతో నిండి ఉంటాయి. నారింజ తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఆర్థరైటిస్, డిప్రెషన్, అల్జీమర్స్ వంటి సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు. నారింజలో లభించే పొటాషియం గుండె సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే అధిక రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సోడియం ప్రభావాన్ని తగ్గించి రక్తపోటును సమర్థవంతంగా అదుపులో ఉంచుతుంది. ఊబకాయంతో బాధపడేవారు రెండు నుండి మూడు నారింజ పండ్లను స్నాక్‌గా తీసుకోవడం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. మధుమేహులు కూడా 100 నుండి 150 గ్రాముల నారింజ పండ్లను తీసుకోవచ్చు, వీటిలో తక్కువ కేలరీలు ఉంటాయి.

గర్భిణులకు అవసరమైన ఫోలిక్ యాసిడ్‌ను నారింజ నుండి పొందవచ్చు. వ్యాయామం చేసే వారికి ఎక్కువ ఆక్సిజన్ పొందడానికి ఇది ఒక ఉత్తమ పండు. నారింజలో థయామిన్ (విటమిన్ దీ1) కూడా అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి పోషకాలను ప్రాసెస్ చేయడానికి, ఆహారాన్ని శక్తిగా మార్చడానికి సహాయపడుతుంది. ఇది ఋతుక్రమ సమస్యలు, నోటి దుర్వాసన, నోటి పుండ్లు వంటి వాటిని తగ్గిస్తుంది. విటమిన్ ఎ కంటి సమస్యలను దూరం చేస్తుంది. అలాగే అజీర్ణ సమస్యలను తగ్గించి ఆహారనాళంలో క్రిములను నాశనం చేయడంలో కూడా సహాయపడుతుంది.

జ్యూస్ కంటే.. నేరుగా తినడమే బెటర్..

నారింజను నేరుగా పండుగా తినడం, సలాడ్‌లలో, లేదా పుడ్డింగ్‌లలో చేర్చుకోవడం వల్ల అన్ని పోషకాలు లభిస్తాయి. అయితే నారింజ రసం తీసినప్పుడు, ముఖ్యంగా దాన్ని వడగట్టినప్పుడు ఫైబర్ తొలగిపోతుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను పెంచి, కాలక్రమేణా కొవ్వు కాలేయానికి దారితీస్తుంది. మధుమేహ రోగులకు ఇది హానికరం. అయితే, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న చిన్న పిల్లలకు, ఆహారం సరిగా తీసుకోలేని వృద్ధులకు నారింజ గుజ్జుతో సహా రసం ఇవ్వడం వల్ల వారికి ముఖ్యమైన ఫైబర్ లభించి, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. నారింజ పండు అన్ని వయసుల వారికి, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జ్వరం, కోవిడ్ వంటి అనారోగ్యాల నుంచి కోలుకునే వారికి ఇది మంచి ఆరోగ్యకరమైన ఆహారం. నారింజ వంటి పండ్లను మన ఆహారంలో భాగం చేసుకుంటే ఎల్లప్పుడూ.. ఆరోగ్యంగా ఉండొచ్చని డైటీషియన్లు చెబుతున్నారు..

# కొత్త యజమానుల చేతుల్లోకి రాజస్థాన్ రాయల్స్..

ఐపీఎల్ 2026 సీజన్ నెమ్మదిగా వేడెక్కుతున్న వేళ క్రికెట్ ప్రపంచాన్ని ఊపేసే ఒక భారీ డీల్ కుదిరింది. ఐపీఎల్ చరిత్రలోనే మొట్టమొదటి ఛాంపియన్‌గా నిలిచిన రాజస్థాన్ రాయల్స్  జట్టు ఇప్పుడు కొత్త యజమానుల చేతుల్లోకి వెళ్ళింది. దాదాపు 1.65 బిలియన్ డాలర్లు (అంటే మన కరెన్సీలో సుమారు రూ.15,000 కోట్లు) భారీ ధరకు ఈ జట్టు అమ్ముడుపోయింది. ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన డీల్‌గా రికార్డు సృష్టించింది. అమెరికాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం ఈ జట్టును సొంతం చేసుకుంది. ఐపీఎల్ మొదటి ఎడిషన్ (2008) విజేత అయిన రాజస్థాన్ రాయల్స్ జట్టు యాజమాన్యం పూర్తిగా మారిపోయింది. గత కొద్ది నెలలుగా కొనసాగుతున్న విక్రయ ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త కాల్ సోమాని, ఆయన కన్సార్టియం పెట్టిన 1.65 బిలియన్ డాలర్ల రికార్డు బిడ్‌ను ప్రస్తుత యజమానులు ఆమోదించారు. ఇప్పటివరకు ఐపీఎల్ ఫ్రాంచైజీల అమ్మకాల్లో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. ఈ భారీ డీల్ వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి అమల్లోకి రానుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటివరకు మెజారిటీ వాటా (65 శాతం) భారత సంతతికి చెందిన బ్రిటిష్ వ్యాపారవేత్త మనోజ్ బదాలే దగ్గర ఉండేది. ఆయనతో




పాటు అమెరికాకు చెందిన రెడ్‌బర్డ్ క్యాపిటల్ (15 శాతం), లచ్లన్ మర్డోక్ (13 శాతం), ఇతర ఇన్వెస్టర్లకు వాటాలు ఉన్నాయి. అయితే, ప్రస్తుత డీల్ ప్రకారం కాల్ సోమాని నేతృత్వంలోని బృందం 100 శాతం వాటాను కొనుగోలు చేసింది. అంటే ఇకపై రాజస్థాన్ రాయల్స్‌పై పాత యజమానులకు ఎటువంటి హక్కులు ఉండవు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In